www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 26 ఫిబ్రవరి 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



నేడు జక్కా పార్వతమ్మ సంస్మరణ సభ

ప్రజాశక్తి-నెల్లూరు :ఆదర్శ కమ్యూనిస్టు, సిపిఎం జిల్లా ఉద్యమ నిర్మాత అమరజీవి జక్కా వెంకయ్య సతీమణి జక్కా పార్వతమ్మ సంస్మరణ సభ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జక్కా వెంకన్న వెన్నంటి ఉండి అన్ని ఉద్యమాల్లో భర్త అడుగుజాడల్లో నడిచి, ప్రజా ఉద్యమాల్లో తనదైన శైలిలో పాల్గొన్న మహనీయురాలు జక్కా పార్వతమ్మ ఆదర్శాలను నేటి, భవ్యష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరగబోవు ఈ సంస్మరణ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సంస్మరణ సభలో అందరూ పాల్గొని ఆదర్శమూర్తికి నివాళులర్పించాలని కోరారు.

జక్కా పార్వతమ్మ (ఫైల్)

పేద మహిళ కష్టానికి కన్నం..!

పేద మహిళల ఆర్థిక అసమానతలు తొలగి, ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు 1998లో ఇందుకూరుపేట మండలం, కొత్తూరులో మహిళా సహకార బ్యాంక్ ఏర్పాటు చేశారు. బ్యాంక్ సక్రమంగా నిలవడానికి 11 మందితో పాలకవర్గం ఏర్పాటు చేసుకున్నారు. మహిళలకు రుణాలిచ్చి, తిరిగి మళ్లీ తీసుకునే సమయంలో పాలకవర్గ సభ్యులు అందిన వరకు దోచుకుతింటున్నారు. పేద మహిళలు కూలీ చేసుకొని ప్రతి వారమూ చెల్లిస్తున్న డబ్బులను కొందరు డైరెక్టర్లు మింగేశారు. ఇందులో ఉద్యోగులు పాత్ర ఉంది. వైసిపికి చెందిన నేతలకు విషయం తెలిసినా మౌనంగా ప్రోత్సహించారు. ఇప్పుడు అవినీతి రొట్టె విరిగిపోయింది. విచారణ వేగంగా సాగుతోంది. గోప్యంగా సాగుతోన్న ఈ వ్యవహారాన్ని రెండు రోజుల క్రితం " ప్రజాశక్తి" వెలుగులోకి తీసుకొచ్చింది. అధికారులు చెబుతోన్న లెక్కల ప్రకారం రూ.1.50 కోట్లు ఉంటుందని చెబుతున్నారు. విచారణలో రూ.2 నుంచి రూ.3 కోట్లు అవినీతి బయటకొచ్చే అవకాశాలు కనిపిస్తున్నారు. విషయం బయటకు రావడం నువ్వంటే...నువ్వంటూ తిప్పించుకునే పనిచేస్తున్నారు..

- కొత్తూరు బ్యాంక్ అవినీతిలో తలోచేయి
- తవ్వేకొద్ది అక్రమాలు
- రూ.2నుంచి రూ.3 కోట్లు గోల్ మాల్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లా సహకారం సంఘం ఆధ్వరంలో ఇందుకూరుపేట మండలం, కొత్తూరు గ్రామంలో పొదుపు లక్ష్మీ పరస్పర సహకార మహిళా బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. 1998లో 500 గ్రూపులతో ఈ బ్యాంక్ నిర్మాణం జరిగింది. ప్రతి గ్రూపులో పది మంది చొప్పున ఐదు వేల మంది సభ్యులుండేవారు. కాలక్రమంలో సభ్యులు సంఖ్య తగ్గిపోయింది. ప్రస్తుతం 150 గ్రూపుల్లో 1500 సభ్యులతో బ్యాంక్ నడుస్తోంది. ఐదు కోట్ల రూపాయల వ్యాపార, లావాదేవీలతో ఉంది. బ్యాంక్ సక్రమంగా నిర్వహిఒచేందుకు 11 మంది డైరెక్టర్లు ఎన్నికయ్యారు.



అధ్యక్షులున్నారు. మండలంలోని మహిళలకు స్వయం సహాయక గ్రూపుల ద్వార, తమ కాళ్లపై తాము నిలబడేలా బ్యాంక్ నుంచి రుణాలు మంజూరు చేస్తున్నారు. ఇందుకూరుపేట మండంలోని మహిళా సభ్యులు ఇక్కడ రుణాలు తీసుకొని, ఏదో వ్యాపారాలు చేసుకొని, బ్యాంక్‌కు చెల్లించాల్సిన బకాయిలు సకాలంలో చెల్లిస్తున్నారు. మళ్లీ అవసరం ఉన్నప్పుడు బ్యాంక్ నుంచి రుణాలు తీసుకుంటున్నారు. ఇది సాధారణంగా జరిగే విషయమే. ఈ బ్యాంక్‌లోని పనిచేసే ఉద్యోగులు, డైరెక్టర్లు కలిసి కొద్ది రోజులుగా మహిళలు చెల్లిస్తున్న రుణాలు బ్యాంక్‌కు జమ చేయకుండా కొంత, తప్పుడు గ్రూపులు సృష్టించి ఆ పేరుతోబ్యాంక్ నిధులు దిగమింగుతున్నారు. ఇదేదో రాత్రికి రాత్రి జరిగిన అవినీతి కాదు. రెండు, మూడు సంవత్సరాల నుంచి ఇదే తంతు అక్కడ సాగు తున్నా, పాలకవర్గ సభ్యులు, వైసిపి నేతలు ఈ అవినీతిని తొక్కిపెడుతున్నారు. ఇక్కడున్న డైరెక్టర్లు అందరూ అధికారపార్టీకి చెందిన వారే. మహిళా భద్రతకు ఈ అవినీతిలో బాగస్వామ్యం ఉన్నట్లు తెలుస్తోంది. అదికాక వారు ఎవరూ లేకపోవడంతో తమ అవినీతి సాఫీగా సాగిపోయింది.ఇప్పుడు విషయం బయటకు రావడంతో ఒకరు పై ఒకరు చెప్పు కుంటున్నారు.

తవ్వేకొద్ది అవినీతి, అక్రమాలే..!

ఇందుకూరుపేట మహిళా బ్యాంక్‌లో జరిగిన అవినీతి, అక్రమాలు ఈ రోజివి కాదు. రెండు,మూడేళ్ల నుంచి ఇది సాగుతున్నట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితం మైపాడు మహిళలు రుణాల కోసం బ్యాంక్‌కు వెళితే అప్పు జమ కావడం లేదని విషయం బయటకొచ్చింది. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో సహకారం శాఖ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఇందులో ఇక్కడ పనిచేసే మేనేజర్ ఎన్.కె. హసీనా నాలుగు నకిలీ గ్రూపులు సృష్టించింది రూ.25 లక్షలు, క్యాషియర్ ఎన్‌డి రేవతి ఆరు గ్రూపులు సృష్టించి రూ.18 లక్షలు, డైరెక్టర్ అన్నపూర్ణమ్మ 11 గ్రూపులు సృష్టించి భారీగా నగదు దిగమింగినట్లు తెలుస్తోంది. ఇందులో నకిలీ గ్రూపు సృష్టించి కొంత, మహిళల బ్యాంక్‌కు చెల్లించిన నగదు చెల్లించకుండా ఇంకొంత అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు రూ.1.50 కోట్లు వరకు అవినీతి జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. విచారణ పూర్తి చేస్తే రూ.2 నుంచి రూ.3 కోట్లు వరకు మహిళల దోచుకున్నట్లు తెలుస్తోంది. ఈ నగదు విషయం ప్రశ్నిస్తే ఒక కుటుంబం వద్దకు ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ఉద్యోగులు,

డైరెక్టర్లు కాదు. గతంలో పనిచేసిన వారి ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు విచారణ చేస్తుండడంతో అడ్డుపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎంత వరకు రికవరీ చేయగలరో చేయాలని, పాత విషయాలు పక్కన పెట్టాలని విచారణ అధికారులపై ఒత్తిడి తీసు కుస్తున్నట్లు తెలుస్తోంది. బ్యాంక్ ద్వారా నగదు తీసుకొని, చెల్లించిన నిరుపేద మహిళలకు లబోదిబో అంటున్నారు. కూలి పనులు చేసుకొని డబ్బులు చెల్లిస్తే దిగమింగారని బోరుమంటున్నారు. ఈ తంతు అంతా అధికారపార్టీ నేతలకు తెలిసినా అంత తమ వారు కావడంతో మౌనంగా ఉండిపో యారు. మహిళల్లో కదా అంటూ అవినీతి విషయంలో లెక్కించలేము తెలుస్తోంది. ఇప్పుడు అవినీతి బయటకు రావడంతో ఎవరిని బాధ్యులను చేయాలో తెలియక పక్కలు చూస్తున్నారు.బ్యాంకుల్లో రికార్డు పెట్టకుండా నోట పుస్తకాల పైన చెల్లి లెక్కలు రాసుకొని కాలం వెలిబుచ్చారు. రికార్డు దొరకడం లేదని తెలుస్తోంది.

విచారణ వేగవంతం..!

ఇందుకూరుపేట మహిళా సహకార బ్యాంక్‌లో జరిగిన అవినీతి విషయంలో కలెక్టర్ ఆదేశాలతో అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి. మోసెస్ విచారణ జరుపు తున్నారు. ఇప్పటి వరకు కొంత అవినీతి బయటకొచ్చింది. మరో 25 రోజుల వరకు విచారణ జరిగే అవకాశం ఉందని తెలిపారు. పూర్తి నివేదిక తమ శాఖ అధికారులకు అందజేస్తామని చెప్పారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిఐటియు, కెవిపిఎస్ నాయకులు మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండలం లోని పోకూరు పంచాయతి కుమ్మరి పాలెం గ్రామంలో శనివారం రాత్రి ప్రచారం జరిగింది. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థులుగా మీగడ వెంకటేశ్వరరెడ్డి, పి బాబురెడ్డి పోటీ చేస్తున్నట్లు చెప్పారు. వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ప్రచారంలో సిఐటియు నెల్లూరు జిల్లా నాయకులు జివిబి కుమార్, కెవిపిఎస్ మండల నాయకులు పల్లి భాస్కరరావు, మాల్యాద్రి తదితరులున్నారు.

కందుకూరులో...

సచివాలయాల్లో ఉద్యోగులను శనివారం కలిశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె సల్మా, సిఐటియు కందుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి రాములు, ఎస్ఎ గౌస్, డివిఎం రాయుడు పాల్గొన్నారు. దాసరి రామ్మూర్తి మాట్లాడారు.

గుడ్లూరు : ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి ఎం వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పి బాబు రెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని చెవుడిదా పాడు స్వర్ణపురం గుండ పాలెం గ్రామాల్లో విస్తృతంగా శనివారం ప్రచారం చేశారు. పట్టభద్రులు ఓటర్ల ఇళ్లకు పోయి స్వయంగా కలుసుకుని కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కె వెంకయ్య డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కందుకూరు పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కందుకూరు పట్టణంలో పోస్ట్ ఆఫీస్, గవర్నమెంట్ హాస్టల్,



వలేటివారిపాలెంలో...

మాట నిలబెట్టుకున్న సిఎం : అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా చేసిన సుదీర్ఘమైన పాదయాత్రల్లో ప్రజలకు చేసిన హామీలు అమలు చేస్తూ సమసమాజ స్థాపన దిశగా అడుగులు వేస్తున్నారని జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. శనివారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఖాళీ అయిన 18 శాసన మండలి స్థానాలల్లో ఎస్‌సిలకు రెండు, ఎస్‌టిలకు ఒకటి, బిసిలకు 11, ఓసిలకు 4 కేటాయించి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొన్నారన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి : మానుగుంట

ప్రజాశక్తి - లింగసముద్రం : విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పరుచుకుని ఆదిశగా ప్రణాళిక బద్ధంగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి ఆకాంక్షిం చారు. శనివారం ఆయన తిమ్మారెడ్డిపాలెం వద్ద ఉన్న ఎపి మోడల్ స్కూల్ 9వ వార్షికోత్సవంలో పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సిఎం అనేక కార్యక్రమాలు చేపట్టా రన్నారు. నాడు -నేడు, అమ్మవడి,జగనన్న విద్యా కానుక వంటి పథకాలు గ్రామీణ పేద విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత స్థాయికి చేరేందుకు దోహదపడుతు న్నాయన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సర్టిఫికేట్లు, షీల్డులు అందజేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.ఎం హఫ్తార్ అధ్యక్షత వహిం చారు. తిమ్మారెడ్డి పాలెం సర్పంచ్ కె.పద్మావతి,వైసిపి మండల కన్వీనరఽ పిచ్చపాటి తిరు పతిరెడ్డి, మండల వైసిపి మీడియా అధికార ప్రతినిధి వరికూటి క్రిష్ణారెడ్డి,పలు గ్రామా సర్పంచ్‌లు,ఎంపిటిసి సభ్యులు,స్కూల్ కమిటి చైర్మన్ కె వెంకట రమణయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

పోటీ పరీక్షలపై అవగాహన

వెంకటాచలం :మండలంలోని కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వ విద్యాలయంలో బ్రహ్మాస్ అకాడమి, విశ్వవిద్యాలయ గ్రంథాలయం నెల్లూరు వారి ఆధ్వర్యంలో శనివారం యూనివర్సిటీ విద్యార్థులకు "పోటీ పరీక్షలు - వాటి ప్రాముఖ్యతపై రోజులు పాటు అవగాహన సదస్సును నిర్వహించారు. బ్రహ్మాస్ అకాడమి డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డి యు పి ఎస్ సి, ఎ పి పి ఎస్ సి, ఎస్ ఎస్ సి, ఆర్ ఆర్ బి, తదితర పరిక్షలకు ఎలా సన్నద్ధం కావాలో వివరించారు. గ్రంథాలయ అధికారిణి డాక్టర్ వై సుధారాణి తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది కిరణ్మయి, గీత, ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు సూచనలు

తోటపల్లిగూడూరు :ప్రస్తుతం వరిలో మానిపండు తెగులు కనిపిస్తోందని మండల వ్యవసాయ శాఖ అధికారి యు గీతాకుమారి తెలిపారు. శనివారం మండలంలోని నరుకూరులో డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె వరిలో ఆశించు పురుగులు, తెగుళ్ళ గురించి రైతులకు వివరించారు విఎఎ ఎస్. నిరీష, సిహెచ్. కావేరి, ఎంపీఇఓ ఇ. కుసుమ, రైతులు పాల్గొన్నారు.

'మాలకొండ' సందర్శన

వలేటివారిపాలెం : మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం శనివారం భక్తులతో రద్దీగా కనిపించింది. ఆలయాన్ని దేవాదాయ శాఖ విశ్రాంత స్థపతి సుంద రరాజన్ సందర్శించారు. ఆలయ పరిసరాలను, ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావుకు పలు సూచనలు చేశారు. నారసింహ సుదర్శన యాగం గురించి అడిగి తెలుసుకున్నారు. శనివారం భక్తుల నుండి ప్రత్యేకదర్శనం, విరాళాలు, లడ్డూ ప్రసాదం అమ్మకం, ఇతర రూపాల్లో రూ. 9,82,744 లక్షలు ఆదాయం సమకూరినట్లు అధికారి శ్రీనివాసరావు వివరించారు.

'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి -కందుకూరు : సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్స్, గహ సారధులకు కందుకూరు టౌన్‌లోని జనార్ధన్ కాలనీ 1వ సచివాలయం పరిధిలోని కోవూరు రోడ్డులో అవగాహన కార్యక్రమం జరిగింది.కందుకూరు పట్టణ కో-ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, రాష్ట్ర యువజన కార్యదర్శి గణేషంగంగిరెడ్డి, జనార్ధనస్వామి దేవస్థానం ఛైర్మన్ ఆర్‌బ్రహ్మానందం పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం కోసం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలో ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. శుక్రవారం అమ్మవారి పాదాలచెంత ఉంచే సువర్ణ యంత్రానికి చెన్ను శ్రీనివాసరావు భార్య పద్మ కుమారుడు తిరుమలరావు, సాయికుమార్, కుమార్తె వాసవి రూ.5820లు కానుకగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు.

'ఉపాధి'కి నిధులు పెంచాలి

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలోని చేవూరులో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయక కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు ఎన్ వెంకటేశ్వర్లు సందర్శించారు. జి వెంకటేశ్వర్లు మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి, నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందని విమర్శించారు. చేవూరులోని ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలన్నారు.

'కొడాలి' వ్యాఖ్యలు సరికాదు : టిడిపి

నెల్లూరు : లారీ క్లీనర్ గా ఉన్న కొడాలినానికి రాజకీయ బిక్ష పెట్టి ఒక గుర్తింపు తీసుకొచ్చింది టిడిపి అని ఆ పార్టీ నగర ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నానిపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు..చంద్రబాబునాయుడు మీద, లోకేష్ మీద కొడాలి నాని పిచ్చి పట్టిన కుక్కలాగా వాగుతున్నాడని మండిపడ్డారు.. మాజీ కార్పొరేటర్లు ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, కేవీ చౌదరి, అబ్దుల్ మస్తాన్, పెంచలబాబూ, బూబూ గౌడ్, గోపాల్, సాయిరాం పాల్గొన్నారు.

సుందర రాజన్‌కు సత్కారం

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు పట్టణ వైయస్సార్ సిపి కార్యాలయంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డిని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ విశ్రాంత స్థపతి సుందర్ రాజన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంఎల్ఎ సుందర్ రాజన్ ను సత్కరించారు.

స్నేహశీలి 'చిరుతోటి'

- -సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నత స్థానం
- -అమెరికాలో నివాసం
- -కందుకూరుపై తరగని మమకారం

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు బాయ్స్ హైస్కూల్లో చదువుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యనభ్యసించి సత్ప్రవర్తనతో, కఠోర దీక్షతో విద్యార్జన చేసిన పెట్లూరు గ్రామ నివాసి నేడు అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నత పదవిలో కొనసాగుతున్నారు. నాలుగు దశాబ్దాల కిందట కందుకూరును వీడిన చిరు తోటి జయకుమార్ చాలా కాలం తర్వాత తన చిన్ననాటి స్నేహితులను కలుసుకొని ఆత్మీయంగా పలకరించి వెళ్లడానికి శనివారం కందుకూరు వచ్చారు. ఆయన రాక సందర్భంగా జయకుమార్ స్నేహితులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఆదిత్య హోటల్లో కొద్దిమంది స్నేహితులతో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. తోటి మిత్రుడైన ఉపాధ్యాయుడు ఎండ్లూరి ఇమ్మానియేల్ అప్పటి మిత్రులను ఆహ్వానించారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కళ్ళ గుంట మోహనరావు హాస్టల్ పూర్వ విద్యార్థుల తరపున సన్మాన కార్యక్రమాన్ని జరిపించారు. ఏర్పాట్లను మోహన్ రావు చూశారు. నాటి విద్యార్థులు నిర్వహించిన అనేక కార్యక్రమాలను ఆనాడు పిడిఎస్‌యు జరిపిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. హాస్టల్ వార్డెన్‌గా దివంగత మేడికొండ లక్ష్మీనరసు చూపిన ఆదరణను నెమరు వేసుకున్నారు. జయకుమార్ మాట్లాడుతూ తాను చాలా సంవత్సరాల తర్వాత ఇక్కడికి వచ్చి పూర్వ మిత్రులను, చిన్ననాటి ఆత్మీయులను కలుసుకొని యోగక్షేమాలు మాట్లాడుకోవడం ఆనందంగా ఉందన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేయాలనుకుంటే తన వంతు సహకారం అందిస్తానన్నారు. అమెరికాలో ఉద్యోగుల



పరిస్థితులను, వారికి కలుగుతున్న ఇబ్బందులను, ఉద్యోగ భద్రతను, కార్మికులకు సంబంధించిన పలు విషయాలను, అక్కడి వ్యవసాయ విషయాలపై సీనియర్ జర్నలిస్ట్ కసుకుర్తి మాల్యాద్రి పలు ప్రశ్నలు అడుగగా వాటన్నిటికీ జయకుమార్ సమాధానం ఇచ్చారు. ఇమ్మానియేల్, కల్లగుంట మోహన్ సారథ్యంలో జయకుమార్ ను ఘనంగా సన్మానిం చారు. సీనియర్ జర్నలిస్ట్ కసుకుర్తి మాల్యాద్రి, జయకుమార్ చిన్న నాటి మిత్రుడు, ఉపాధ్యాయుడు రాజేంద్ర ప్రసాద్, బి.టి.ఎ. నాయకులు అబ్దుల్లా,చిన్ననాటి మిత్రుడు, ఉపాధ్యాయుడు నారాయణ రెడ్డి,ఆత్మీయ స్నేహితుడు సుదర్శి శ్యామ్,మరో ఉపాధ్యాయుడు, కళాకారుడు జువ్విగుంట నరసింగరావు, ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగి పోలు ధనుంజయ రావు,సుభాన్ పాల్గొని అప్పటి విషయాలను గుర్తు చేశారు.

అటవీ అధికారుల చర్యలు అమానుషం : సోమిరెడ్డి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మత్స్యకార నాయకునిపై తప్పుడు కేసులు పెట్టిన అటవీ శాఖ అధికారులపై టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని కోడూరు బిట్-2, సర్వేనెంబర్ 1505 వెంకటేశ్వర పాలెం పరిధి గ్రామ కంఠంలోని 16.50 ఎకరాలలో టిడిపి నాయకులు వీరబోయిన గంగాధర్ 4 ఏళ్ల కిందట రొయ్యల సాగు చేశారు. రాజకీయ కక్షలు మనస్సులో పెట్టుకొని గంగాధర్ రొయ్యల సాగు చేస్తున్న భూములు అటవీ శాఖ భూములుగా చూపించి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు కావల్ రెడ్డి రంగారెడ్డిని పురామాయించి అటవీ శాఖ అధికారుల చేత రొయ్యల సాగును ధ్వంసం చేయించారన్నది ఆరోపణ. అయితే ఈ ఘటనలో బాధితుడు గంగాధర్ కు సుమారు రూ. 2 కోట్ల మేర నష్టం వాటిల్లింది. దీంతో గంగాధర్ న్యాయం కోసం హై కోర్టును ఆశ్రయించారు. కోర్టులో కేసు నడుస్తున్న సమయంలో నాటి ఫారెస్ట్ రేంజర్ మారుతీ ప్రసాద్, డిఎఫ్ఒ మంగమ్మ ఈనెల నెల 24న ధ్వంసం చేసిన రొయ్యల చెరువుల ప్రాంతంలో అనాధికార సర్వే చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక మత్స్యకార నేత ఆవుల ముని రత్నం అటవీ శాఖ అధికారులను ప్రశ్నించారు. దాంతో అటవీ శాఖ అధికారులు మునిరత్నంపై కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డి శనివారం ఘటన స్థలిని సందర్శించారు. సోమిరెడ్డి మాట్లాడుతూ కోర్టు కేసులో తీర్పు రానున్న సమయంలో కేసులో నిందితుడిగా ఉన్న మారుతీ ప్రసాద్ గురువారం సర్వేయర్ రెవెన్యూ అధికారుల తో కలిసిరొయ్యల గుంటల వద్దకు రావడం చట్ట విరుద్ధమని సోమిరెడ్డి విమర్శించారు. మత్స్యకార ప్రతినిధులు ఆవుల మునిరత్నం, శ్రీరాములు, రామాంజనేయులు, మత్స్యకార గ్రామాల ప్రజలు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర, వీరబోయిన గంగాధర్, బైనబోయిన శ్రీనివాసులు, వీరబోయిన రమేష్ ఉన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి -కందుకూరు :10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సహాయ బిసి సంక్షేమ అధికారి బిజె తేజావతి కోరారు. శనివారం వివేక డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రేరణ పునశ్చఱణ తరగతులను ఉద్దేశించి తేజావతి మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. శిక్షణలో ఉపాధ్యాయులు చెప్పిన సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలని దాని ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె పేర్కొన్నారు. ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు ,డైరెక్టర్ బాలభాస్కర్ ,శ్రీ వివేక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు విద్యార్థులు మొత్తం ఫలితాలు సాధించుటకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

ఆకట్టుకున్న వస్త్రాలంకరణ

ప్రజాశక్తి -కందుకూరు : శ్రీసంస్కృతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం సంప్రదాయ డ్రెస్ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు పాల్గొని వివిధ వస్త్రాలంకరణతో ప్రేక్షకులను ఆలరించారు. కాశ్మీరీ, గుజరాత్ ,ఆంధ్ర ,మరాఠీ, మలయాళీ ,తమిళ ,హిందూ ,ముస్లిం, క్రిస్టియన్ వివిధ వస్త్ర అలంకరణలో ఆలరించారు. స్కూల్ చైర్మన్ కొంకా చంద్రశేఖర్ ,ప్రిన్సిపాల్ ఎల్లయ్య నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎకడమిక్ డీన్ టీ మల్లికార్జునరావు, డాన్స్ మాస్టర్ రబ్బాని పాల్గొన్నారు.



ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలో చాలా కాలంగా నెలకొని ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మెడలో పూలమాల వేసి సన్మానం చేస్తానని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో 'రూరల్ ప్రజల గొంతుక' పేరుతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో పలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ , రెవెన్యూ శాఖ మంత్రిని, చివరకు రాష్ట్ర ముఖ్యమంత్రిని తాను నేరుగా కలిసి పలు మార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం శూన్యమని వాపోయారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి -కందుకూరు :స్థానిక కోటారెడ్డి నగర్ శ్రీ చైతన్య స్కూలులో స్పోర్ట్స్ డేని శనివారం కందుకూరు మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, కందుకూరు జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు ఫిజికల్ డైరెక్టర్ పి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగాగా పాల్గొన్నారు. క్రీడా జ్యోతిని వెలిగించి జాతీయ జెండాను, శ్రీచైతన్య స్కూలు జండాను, స్పోర్ట్స్ జండాను ఎగురవేసి ప్రారంభించారు. ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన స్టూడెంట్స్ కు సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు. శ్రీ చైతన్య స్కూలు ప్రిన్సిపల్ బి సురేష్, ఆర్ఐ వై అనిల్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసులు, డీన్ జి బ్రహ్మయ్య, ఎఒ సురేష్ నాయిడు ఉన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి -కందుకూరు :చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లా గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని విద్యావంతులైన వారందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంఎల్ఎ మానుగుంట మహిధర్ రెడ్డి పిలుపు ఇచ్చారు. శనివారం క్యాంపు కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్క రించారు. రావులకొల్లు బ్రహ్మానందం, షేక్. రఫీ, దాసరి మాల్యాద్రి, ముప్పవరపు కిషోర్, గణేషం గంగిరెడ్డి, చనమాలకోటేశ్వరరావు ,పిడికిటి. శంకర్, రేణమాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 2 నుంచి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు : మార్చి 2వ తేదీ నుండి జరగనున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో అందరూ కలిసికట్టుగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి విజయవంతం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. మలోల అధికారులకు సూచిం చారు. శనివారం నగరంలోని రంగనాయకులపేటలో వెలసివున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు నిర్వహణ ఏర్పాట్లపై ఆర్డీవో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

'జాజుల' కృతజ్ఞతలు

ప్రజాశక్తి -కందుకూరు :జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన జాజుల కోటేశ్వరరావు స్థానిక వైసిపి కార్యాలయంలో ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా బీసీ సెల్ అధ్యక్ష పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డికి, సహాయ సహకారాలు అందించిన వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

యువకుడి దారుణ హత్య

నెల్లూరు :నగరంలోని ఉడ్‌హౌస్ సంఘం ప్రాంతంలో శుక్రవారం రాత్రి మహేష్ అనే యువకుడిని గుర్తు తెలియని వ్యక్తులు తమ ముఖాలకు ముసుగులు ధరించి వేటకొడవళ్లతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. మహేష్ తన తోటి స్నేహితులతో కలిసి క్యారెమ్స్ ఆడుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మహేష్‌ను వైద్య చికిత్సల నిమిత్తం స్థానికులు తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. నవాబుపేట పోలీసులు, డిఎస్‌పి ఘటనా స్థలానికి చేరుకొని విచారణ నిమిత్తం మూడు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలం వద్ద ఉన్న సిసి కెమోరాలను పరిశీలించగా ఏడుగురు యువకులు ఈ హత్యాఘటనలో పాత్రదారులుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ముగ్గురు యువకులు స్కూటర్‌లో పారిపోగా, మరో నలుగురు ఆత్మకూరు బస్టాండ్ వైపు పారిపోయినట్లు గుర్తించారు. మహేష్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గ్రామోత్సవానికి అనుమతి

ప్రజాశక్తి-నెల్లూరు :ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి జాతరకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. గ్రామోత్సవాన్ని నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర దేవాదాయ శాఖను రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అభ్యర్థించారు. వైసిపి ప్రభుత్వానికి, ఆయనకు మధ్య దూరం పెరగటంతో ఈ ఉత్సవ నిర్వహణకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుండా పలు అడ్డంకులు సృష్టించింది. అనుమతులు ఇవ్వాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ప్రభుత్వం ఎట్టికేలకు అనుమతులు మంజూరు చేశారు.

గృహ సారధులకు అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సచివాలయం 1 జనార్ధన్ కాలనిలో కన్వీనర్లు, గహసారధులకు అవగాహన సమావేశం శనివారం జరిగింది. సచివాలయ కన్వీనర్ నగళ్ల నారయ్య అధ్యక్షత వహించారు. జెసిఎస్ కందుకూరు పట్టణ కో-ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివద్ధిని ప్రతి గహానికి గహసారథులే వివరించాలని తెలిపారు. పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జనార్ధనస్వామి దేవస్థానం ఛైర్మెన్ రావులకోల్లు బ్రహ్మానందం, రాష్ట్ర కార్యదర్శి గణేషం గంగిరెడ్డి, కన్వీనర్లు షేక్. మస్తాన్ వలీ, ఎలికా పద్మ, చనమాల కోటేశ్వరరావు, పి పరిశుద్ధ రావు,షేక్. అన్వర్, పాశంకొండయ్య ఉన్నారు.

వేలం కేంద్రాల్లో సందర్శన

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరులోని 26, 27 పొగాకు వేలం కేంద్రాలను మేనేజర్ వేణుగోపాల్, డాక్టర్ కష్ణ శ్రీ వేలం కేంద్రాలను సందర్శించారు. మార్చి 9న ప్రారంభమవుతున్న అమ్మకాలకు సంబంధించి పనులను, ఏర్పాట్లను పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వేలం కేంద్రాలలో మొక్కలను నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి కే రాజగోపాల్, క్షేత్రాధికారి ఉపేంద్ర, అకౌంటెంట్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

'సిద్ధార్థ'లో ఫేర్ వెల్ డే

ప్రజాశక్తి -కందుకూరు :ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్‌లో అత్యున్నత స్థాయికి ఎదగాలని సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ జి రామారావు ఆకాంక్షించారు. శనివారం మండలంలోని ఓగూరు సిద్ధార్థ హైస్కూల్లో 9, 10 వ తరగతి విద్యార్థుల ఫేర్ వెల్ డే వేడుకలు అంబరాన్నం టాయి. ముఖ్య అతిథిగా హాజరైన కరస్పా ండెంట్ రామారావు హాజరై మాట్లాడారు. సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ఇంచార్జి ఎం. ప్రసాద్, హెచ్‌ఎం బాబురావు, ఒఓ సురేంద్ర పాల్గొన్నారు.



భూ హక్కు రీ సర్వే పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన శాశ్వత భూ హక్కు- భూ రక్ష పథకం నిర్వహణలో భాగంగా నగర వ్యాప్తంగా రీ సర్వే పనులను వేగవంతం చేయాలని కమిషనర్ హరిత ఆదేశించారు. శనివారం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం చేపడుతున్న వివిధ అంశాల పురోగతిపై కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఎంఎల్‌సి అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం

వెంకటాచలం :మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రయివేటు విద్యా సంస్థల్లో శనివారం పట్టభద్రుల ఎంఎల్‌సి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్‌కు మద్దతుగా టిడిపి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

తోటపల్లిగూడూరు : ఎంఎల్‌సి టిడిపి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తరపున ఆ పార్టీ నాయకులు మండలంలోని ప్రచారం చేశారు. టిడిపి మండల కన్వీనర్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి, వరిగొండ చినబాబి రెడ్డి, ప్రచారం చేశారు.

కందుకూరు : ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి, కందుకూరులో క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలతోపాటు పార్టీ ముఖ్య నేతల సమావేశం శుక్రవారం జరిగింది. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ సమావేశానికి హాజరయ్యారు.

త్వరలో ఇళ్ల పట్టాలు పంపిణీ : ఆదాల

నెల్లూరు : నారాయణ రెడ్డి పేట, కోడూరుపాడు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం నుంచి వీలైనంత త్వరగా పట్టాలిప్పిస్తామని ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం సీనియర్ వైసిపి నేత లచ్చారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 మంది నారాయణరెడ్డిపేట, కోడూరుపాడు ప్రాంతాల నుంచి ఆదాల నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు.

మాకు న్యాయం చేయండి సారూ..

మాట్లాడుతున్న బాధితులు

ప్రజాశక్తి - కావలి : ఆర్ఎస్ఆర్ కళాశాలలో చదువుకుంటూ అక్కడి ర్యాగింగ్ వల్ల ఆత్మహత్య చేసుకున్న తన కొడుకు న్యాయం చేయాలంటూ విద్యార్థి తల్లిదండ్రులు వాపోయారు. కొడుకును చదువుపేరుతో వేలాది రూపాయలు ఖర్చుపెట్టి, కాలేజీలో ర్యాగింగ్ వల్ల తమ కుమారుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందారని, తాము ఆర్థికంగా చితికిపోయి, రాయకష్టం చేసుకుంటూనా కూడా చదివించుకోవాలనుకున్నామన్నారు. కుమారుని మృతి వల్ల దిక్కుదరిద్రులం మారిపోయామని, అందుకు ఆర్.ఎస్.ఆర్. కళాశాలలో ర్యాగింగ్, అందుకు యాజమాన్యమే కారణమని వారు ఆరోపించారు. శనివారం స్థానిక "జర్నలిస్టులతో" మృతుడు ప్రదీప్ తల్లిదండ్రులు తెలుగోలు పెంచలయ్య, తల్లి లక్ష్మీకాంత, బంధువులతో వచ్చి, విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కటిక పేదవారమైనా, కన్న కొడుకును ఉన్నత చదువు చదివించుకుంటే తమ భవిష్యత్తు బాగుంటుందని కొడుకు తెలుగోలు ప్రదీప్(21)ను వేలాది రూపాయలు ఖర్చుపెట్టి, కావలి ఎంఎల్ఏకు చెందిన కడనూతలలోని ఆర్.ఎస్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్‌లో చేర్పించామన్నారు. హాస్టల్ ఫీజులకే అక్కడే ఉంచి చదివిస్తూ ఉండగా ఆ క్రమంలో తమ కుమారుడు ర్యాగింగ్ భూతంతో తమ కొడుకును కాజేసి, పోలీసులు మద్దతుతో తమ కుమారుడి శవాన్ని, నెల్లూరి మద్దును తెచ్చి, తమ గ్రామంలో "పూడ్చేసింత వరకు ఉండి వెళ్లారని" విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపించారు. తమ కుమారుడి శవం తెచ్చిన కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి తమకు ధైర్యం చెబుతూ, ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హామీనిచ్చాడని, బాధపడవద్దని, తమ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ కేసుతో తమకు ఎలాంటి సంబంధం లేదని పోలీసుల ద్వారా రాజీపడేలా, చివరకు కేసును నీరుగార్చారని తెలిపారు. తాము ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేస్తే, తమ ఫోన్‌ను కట్ చేస్తున్నాన్నారు. చివరకు చేసేదేమీ లేక కళాశాల కరస్పాండెంట్ అయిన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లామన్నారు. ఆయన కనపడితే తమ కష్టం చెప్పుకోవాలనుకున్నామన్నారు. దాదాపు 2గంటలపాటు ఆయన ఇంటివద్దే ఉన్నా కూడా ఆయన తమను కలిసేందుకు ఇష్టపడక ముఖం చాటువేశారన్నారు. పైగా రూరల్ పోలీసులు పిలిపించి, తమను అక్కడి నుండి బయటకు వెళ్లగొట్టించారని ఆరోపించారు. కళాశాలలో ర్యాగింగ్ జరుగుతుంటే అరికట్టాల్సిన యాజమాన్యం, ఆపని చేయకపోగా, విద్యార్థులు తమ పాతహాస్టల్ భవనంలో కుర్చుని, మందు తాగుతుంటారని పోలీసులకు చెప్పడం విడ్డూరమన్నారు. ఈ విషయాన్ని డిఎస్‌పి వెంకట రమణ ప్రెస్‌మీట్‌లో కూడా చెప్పారని తెలిపారు. తమబిడ్డ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటే, తామెక్కడ శవాన్ని తీసుకుని కళాశాల వద్ద ఆందోళన చేస్తామో అని తలచి, యాజమాన్యం పోలీసులను మ్యానేజ్ చేశారన్నారు. అందుకే తమకు సంబంధం లేకపోయినా, తమ కుమారుడి శవాన్ని, తమ్ముగ్రామం (అనంతసాగరం మండలం శంకరనగరం)వరకూ, వాళ్ల వాహనాల్లో తెచ్చి, తమను ఏడ్చే అవకాశం కూడా ఇవ్వకుండా, హడావిడిగా శవాన్ని పూడ్చి, అనంతరం వెళ్లారని వాపోయారు. తమ పెద్దబిడ్డ చదువుకుంటే, ఉద్యోగంలో చేరి, రెండవ కుమారుడిని చదివించి, ఆనారోగ్యంతో ఉన్న తండ్రిని కూడా చూస్తాడని ఆశపడ్డామన్నారు. కానీ తమ బతుకులిలా మారిపోయాయన్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న తమకుటుంబానికి న్యాయ జరిపించాలంటూ మానవతా దృక్పథంతో ఉన్న మేధావులు, దయార్ద్రహృదయులు తమ ఆందోళనకు కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. తమకుమారుడు ర్యాగింగ్ వల్ల ఆత్మహత్య చేసుకుంటే, పోలీసులు కేసును తప్పుదోవ పట్టించి, పేదవారం కాకుడనే కేసు పెట్టి, తమకు అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జరిగింది ఒకటి అయితే, పోలీసులు అభూతకల్పనతో కేసుకట్టి, నీరుగార్చారన్నారు. సమావేశంలో వారి బంధువులు ఈశ్వర్, ఆయుబ్ పాల్గొన్నారు.

సి.ఆర్. యాప్‌పై సమీక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో కాన్సిస్టెంట్ రిథమ్స్ (సిఆర్ యాప్) గురించి సంక్షేమ సహాయకులు, ఇంజినీరింగ్ సహాయకులకు, ఎఎన్ఎంలకు, మహిళా పోలీస్‌లకు ఎంపిడిఒ సి.శ్రీనివాసులు, ఎంఇఒ షేక్.నజీర్‌బాషా అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని యాప్‌పై పూర్తి అవగాహనతో సంబంధిత హెడ్మాస్టర్‌ల సహకారంతో అన్ని వివరాలను యాప్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ సహాయకులు తప్పనిసరిగా నాడు-నేడు పనులపై శ్రద్ధగా ఉండి స్కూల్‌లకు కావాల్సిన వసతులు ఏర్పాటులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో వెలుగు ఎపిఎం చిన్నయ్య యాప్‌పై అవగాహన కల్పించారు.

పెట్రోల్ బంకుల్లో తనిఖీ

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలోని పెట్రోల్ బంకును ఉదయగిరి అగ్నిమాపక ఎస్ఐ చంద్రమౌళి తన సిబ్బందితో కలిసి శనివారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయగిరి డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్లను తనిఖీ చేసినట్లు రాబోయే వేసవికాలంలో అగ్ని ప్రమాదాలను నివారించడానికి వీలుగా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా పెట్రోల్ బంకులలో అగ్నిమాపక నిరోధక వ్యవస్థ కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తదుపరి తనిఖీలో ఎటువంటి లోపాలు కనిపించకుండా చూడాలని ఆయన తెలిపారు.

డైరెక్టర్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లా ఉర్దూ ఉపాధ్యాయ సంఘం జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్ ఎస్తానిని ఘనంగా సన్మానం చేశారు. శనివారం స్థానిక గడియాల్ ఎస్తాని నివాసంలో ఉపాధ్యాయులు ఘనంగా పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయ సంఘం నాయకులు గడియాల్ షఫీ, షేక్ దావుద్ మాట్లాడుతూ జిల్లా వక్ఫ్‌బోర్డు పాలక వర్గాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి నియమించిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఉర్దూ బాషాభివృద్ధికి ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే శ్మశానవాటిక పరిరక్షణకు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సభ్యులు శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పోయి, నిధులు కేటాయించేందుకు కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉర్దూ ఉపాధ్యాయ సంఘం నాయకులు, జబీవుల్లా, ఖలీల్, రఫీ, జకీర్ హుస్సేన్, షఫీ, ఉమర్ ఖలీల్, షౌకత్, దావుద్, ఫయాజ్, లియాఖత్, ఖాజాపీర్, ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే ఉదయగిరిలో పోటీ చేస్తా..

ప్రజాశక్తి-కొండాపురం : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవకాశమిస్తే వైసిపి అభ్యర్థిగా ఉదయగిరి నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని మాజీ శాసనసభ్యులు ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఆదిమూర్తిపురంలోని లాయర్ ప్రసాద్ నివాసంలో విలేకరుల సమావేశ నిర్వహించి ఆయన మాట్లాడారు. తూర్పు రాయలసీమ ఎంఎల్సి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గతంలో ఎంఎల్ఏగా ఉన్నప్పుడు కొండాపురం మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానన్నారు. అంతేకాకుండా జలదంకి, కలిగిరి, కొండాపురం మండలాలలో ఉన్న సమస్యలను గుర్తించి ఐక్యమైన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-కావలి

జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎన్. చక్రధర్ బాబు తెలిపారు. జిల్లాలో 2023 మార్చి 13వ తేదీన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శనివారం కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు, కావలి ఆర్‌డిఒ వి.కె.శీనానాయక్‌తో కలిసి పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో, జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు, పోలింగ్ విధుల నిర్వహించే పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎన్నికల కమీషన్ జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఆర్.డి.ఒ. కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ కేంద్రాన్ని, బ్యాలెట్ బాక్సులను పరిశీలించి అధికారులకు తగుసూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023 మార్చి 13వ తేదీన ఎంఎల్సి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్స్ పరిధిలో పోలింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికలకు సంబంధించి మొత్తం 169 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో పట్టభద్రులు ఎంఎల్సి ఎన్నికకు 129 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికకు 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. నెల్లూరు డివిజన్ పరిధిలో 85 పోలింగ్ కేంద్రాలు, ఆత్మకూరు డివిజన్ పరిధిలో 25, కావలి డివిజన్ పరిధిలో 39, కందుకూరు డివిజన్ పరిధిలో 20 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 1,15,800 మంది ఓటర్లు కాగా, అందులో పట్టభద్రులు ఎంఎల్సి ఎన్నికకు సంబంధించి 1,07,635మంది ఓటర్లు, ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికకు సంబంధించిన ఓటర్లు 8,165 మంది ఉన్నారన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన ఈ నెల 9వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉందన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా అమలు జరిగేలా మండలాల వారీగా ఎం.సి.సి టీములను, ఎఫ్.ఎస్.టి టీములను, అకౌంటింగ్ టీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా అమలు జరిగేలా ఈ టీములు పనిచేస్తాయని ఆయన తెలిపారు. ఎంఎల్సి ఎన్నికల విధానంపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. 95 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా, 74 పోలింగ్ కేంద్రాలను నార్మల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. వేసవికాలం దృష్ట్యా పోలింగ్ రోజున ఓటర్లకు త్రాగునీటి సదుపాయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వారు వెల్లడించారు. మార్చి 13న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందని తెలిపారు. 1,332 మంది పోలీసు సిబ్బందిని, 904 మంది పోలింగ్ సిబ్బందిని ఈ ఎన్నికలకు నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డివిజన్ స్థాయిలోనే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చక్రధర్ బాబు వివరించారు.

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా..

ప్రజాశక్తి-కావలి

ప్రజాస్వామ్యంలో హక్కులపై ప్రశ్నించే స్వేచ్ఛ లేదా అని కావలి ఒకటో పట్టణ సి.ఐ. శ్రీనివాసరావును కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ప్రశ్నించారు. శనివారం కావలి టిడిపి కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. మాలేపాటి సుబ్బానాయుడు ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేయబోతున్నారని, తెలుసుకున్న పోలీసులు ముందుగానే ఆందోళన వద్దని, ఎక్సైజ్ ఆఫీసును ముట్టడిస్తారని సామాచారంతో పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు గస్తీ కాశారు. నిన్నటి రోజున (శుక్రవారం) వెంగళరావు నగర్ వేర్ హౌసింగ్ గోడౌన్స్ వద్ద "గొంతు కోసిన చిన్నారి" స్వగ్రామానికి ఆయన వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తామున్నామంటూ భరోసానిచ్చారు. గంజాయి, నాటు సారా, మత్తులో భీభత్సం సృష్టించిన గొంతుపై గాయపరిచిన ఖాదర్ బాషాను విడిచి పెట్టే ప్రసక్తే లేదన్నారు. అక్కడి నుంచే పోలీసు వారితో ఫోన్లో మాట్లాడి కఠినంగా శిక్ష పడేలా చేయాలని కోరారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖను ముట్టడిస్తారనే అనుమానంతో కావలి టిడిపి కార్యాలయానికి పోలీసులు ఉదయాన్నే చేరుకున్నారు. పోలీసులు, ప్రజల సమస్యలపై అడిగే హక్కు లేదా? అంటూ నిలదీశారు.

కావలిలో 'శంఖారావం' వాయిదా

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-అల్లూరు : కావలి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న విష్ణు శంఖారావం కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు అనంతరాజు బాలకృష్ణం రాజు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం స్థానిక అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఇంటి వద్ద పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరు, బోగోలు, దగదర్తి, కావలి అలాగే రూరల్ మండలంలో విష్ణు శంఖారావం కార్యక్రమానికి ప్రజల్లో అపూర్వ స్పందన వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఎంఎల్సి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉన్నందున కార్యక్రమానికి స్వల్ప వాయిదా పడిందని వివరించారు. ప్రభుత్వ నియమనిబంధనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నామని కాటంరెడ్డి అభిమానులకు, కార్యకర్తలకు తెలియజేశారు. ఎరటపల్లి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత కొద్దిరోజుల నుండి గాలిదిబ్బలు, ఆదినారాయణరెడ్డి పురం, నాగులాదేవిగుంట గ్రామాలకు తాగునీరు సరఫరా లేదని నగర పంచాయతీ అధికారులు ఈ సమస్యను సత్వరమే పరిష్కరించకపోతే సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికే నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్‌తో మాట్లాడగా ఏఈతో సంప్రదించి ఆ సమస్యను తీరుస్తామన్నా రన్నారు. కావలి నేత గోసల గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ నాయకుడు చేపట్టిన శంఖారావానికి ప్రజలు విరివిగా పాల్గొని అనేక సమస్యలను ప్రస్తావించారని గుర్తు చేశారు. త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో విష్ణువర్ధన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, బాలురెడ్డి, వెంకయ్య, సాదేపల్లి దేవయ్య తదితరులున్నారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి-కావలి

పిడిఎఫ్ ఎం.ఎల్.సి. అభ్యర్థులను గెలిపించాలని శనివారం ప్రజాసంఘాల నాయకులు ముసునూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిత్యం కార్మికులు ప్రజలు, ఉద్యోగులు, రైతుల తరుపున మాట్లాడేందుకు పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న పట్టభద్రుల ఎంఎల్సిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డికి, ఉపాధ్యాయ ఎంఎల్సిగా పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారాన్ని కొనసాగించారు. ఈ ప్రచారంలో నాయకులు పసుపులేటి పెంచలయ్య, బి.కృష్ణయ్య, వై.కృష్ణమోహన్, బాబురావు, డి.వై.ఎఫ్.ఐ. నాయకులు మోతే సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి 16వేల ఇళ్లు సిద్ధం

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఈ ఉగాది నాటికి జిల్లా వ్యాప్తంగా 16 వేల ఇళ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు తెలిపారు. శనివారం కావలి మున్సిపల్ పరిధిలోని ముసునూరు వద్ద జగనన్న కాలనీ మెగా లే అవుట్‌లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. రోజువారీ లక్ష్యాలను నిర్ధేశించుకొని ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయడానికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు స్టేజీ అప్డేషన్ చేయాలన్నారు. స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి రూ.35 వేల డ్వాక్రా రుణం మంజూరయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హౌసింగ్ లబ్ధిదారులు డ్వాక్రా గ్రూపులో లేకపోతే కొత్త గ్రూపు ఫామ్ చేసి ప్రతిఒక్కరూ గ్రూపులో ఉండేటట్లు చూడాలన్నారు. రూఫ్ కాస్ట్(ఆర్‌సి) వరకు వచ్చిన ఇళ్లన్నీ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు పురోగతిపై హౌసింగ్, మున్సిపల్ అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలన్నారు. ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లి వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను, కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పేదవాని సొంత ఇంటి కలను సాకారం చేసే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలో మొత్తం 69వేల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. లే అవుట్ల వారీగా గ్రామ, మండల, డివిజన్, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి, గృహ నిర్మాణాలను వేగవంతంగా నిర్మించేలా ప్రతి శనివారం డ్రైవ్ మోడ్‌లో చర్యలు తెసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 6,250 ఇళ్లు పూర్తయి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయని, మరో 6 వేల ఇల్లురూఫ్,స్థాయిలోవున్నాయని అన్నారు. లబ్ధిదారులు కూడా అధికారులకు సహకరించి త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని కలెక్టర్ కోరారు. ఇళ్ల నిర్మాణాలతో పాటు జగనన్న కాలనీల్లో విద్యుత్, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్‌వెంట హౌసింగ్ పిడి. వెంకటదాసు, ఆర్‌డిఒ వి.కె.శీనా నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ మాధవరెడ్డి, ఎంపిడిఒ ఎ.వి.సుబ్బారావు, హౌసింగ్‌శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులున్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని మారంరెడ్డి పల్లి ఎస్‌సి కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు పేదలకు తలా రూ.5 వేలు చొప్పున శనివారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఆర్థిక సహాయాన్ని అందించారు. నెమలిదిన్నె గ్రామంలోని ఎస్టీ కాలనీలోని పలువురు ఎస్‌టిలను కలిసి వారు పడుతున్న కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు నేలటూరి అబ్రహం, నేలటూరి జాషువా, అధవేని రఘు రామయ్య, ఆళ్లూరి శ్రీనివాసులు, సుమన్, ముత్తూరు వెంకటేశ్వర్లు, వినోద్ కన్నా, తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష చెక్కు అందజేత

ప్రజాశక్తి-సీతారామపురం : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న మహనీయుల విగ్రహాల నిర్మాణం కోసం ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన ఎన్ఆర్ఐ కాకర్ల ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ తనవంతుగా లక్ష రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో శనివారం విగ్రహ కమిటీ సభ్యులు నేలటూరి జాషువా, నేలటూరి అబ్రహంలకు అందజేశారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రపంచ మేధావులు, శాస్త్రవేత్తలు పోరాట సమరయోధుల విగ్రహాల నిర్మాణంలో భాగం పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తమ ట్రస్టు ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముత్తుకూరు సుమన్, కిరణ్, బాబు తదితరులున్నారు.

సచివాలయ కన్వీనర్లకు శిక్షణ

ప్రజాశక్తి-కోవూరు: పడుగుపాడు రుక్మిణి కళ్యాణమండపంలో శనివారం నిర్వహించిన మండల పరిధిలోని జగనన్న సచివాలయ కన్వీనర్ల శిక్షణా కార్యక్రమం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్సి మేరిగ మురళికి నియోజకవర్గ శాసనసభ్యులు నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో డిఎల్‌డిఎ చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి,పచ్చిపాల రాధాకష్ణారెడ్డి, జడ్పిటిసి కవరగిరి శ్రీలత, ఎంపిపి పార్వతి, వైస్ ఎంపిపి శివుని నరసింహారెడ్డి, రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్కార్ అవార్డు నటుడు సిఎం జగన్

ప్రజాశక్తి-కొడవలూరు : సొంత బాబాయ్ హత్యను రాజకీయం చేసిన ఆస్కార్ అవార్డు నటుడు జగన్‌రెడ్డి అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ తొలిసారి శాసనసభ్యులై 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నారా చంద్రబాబు నాయుడుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కొడవలూరు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పి.ఎస్. ఆర్ కళ్యాణ మడపంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, చెముకుల కృష్ణ చైతన్య, సర్పంచ్ బుచ్చిరెడ్డి, గోపి రమణయ్య, రమేష్, వినీల్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెర్లోయడవల్లి సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని చెర్లోయడవల్లి సచివాలయంలో ఎంపిడిఒ సి.శ్రీనివాసులు శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయం సిబ్బంది తప్పనిసరిగా ప్రభుత్వం ఇచ్చిన యూనిఫారం ధరించి విధులకు హాజరు కావాలని అలాగే సచివాలయానికి సంబంధించిన 17 రిజిస్టరుతో పాటు జీతాల రిజిష్టర్, సెలవుల రిజిష్టర్లను నిర్వహించాలని ఆయన సూచించారు. ఎంఎల్సి ఎన్నిక నిబంధనల మేరకు గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయచంద్ర, కంప్యూటర్ సహాయకులు శ్రీనివాసులు రెడ్డి, ఎ.ఎన్.ఎం. శంశాధ్, అగ్రికల్చల్ సహాయకులు శ్రీహర్ష, వాలంటీర్లు పాల్గొన్నారు.

చదువుతోనే మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ అన్నారు. శనివారం సాయంత్రం ఆత్మకూరు పట్టణంలోని ఎస్‌సి బాయ్స్ హాస్టల్, కళాశాల బాయ్స్ హాస్టల్ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని. కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల హాస్టల్ వార్డెన్ పద్మనాభరెడ్డి, వార్డెన్ స్పందన, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

వేసవికాలంలో తలెత్తే ప్రధానమైన నీటి ఆరోగ్య సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని ఎంపిపి మూలే పద్మజ పేర్కొన్నారు. శనివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఎంపిపి మూలే పద్మజ అధ్యక్షన ప్రారంభించారు. అనంతరం పంచాయతీల్లో తలెత్తే ప్రధానమైన సమస్యలను సంబంధిత అధికారులు గుర్తించి సత్కారమే పరిష్కరించాలన్నారు. అనంతరం కొన్ని అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. ముఖ్యంగా అధికారులు సమస్యల పరిష్కారం చూపుతు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. మండల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, ఎంపిటిసిలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు : తూర్పు, రాయలసీమ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎంఎల్సి స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం, అధికారుల పరిశీలనలో ఆమోదం లభించడంతో ఎంఎల్సి ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు, వారి మద్దతు దారుల ప్రచారం ఊపందుకుంది. స్థానిక సంస్థల విభాగం నుంచి ఎంఎల్సి స్థానానికి నగరంలో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే నామినేషన్ల పత్రాల పరిశీలనలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు దాఖలు చేసిన నామినేషన్‌లో బలపరిచే వారి సంతకాలు ఫోర్జరీ చేసినట్లు అధికారులు గుర్తించడంతో తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యాయ ఎంఎల్సి స్థానానికి వైసిపి నుంచి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పిడిఎఫ్ బలపరిచిన పి.బాబురెడ్డి మధ్య ప్రధానంగా పోటీ ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఇప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాలు పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థి పి.బాబురెడ్డికి సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. వైసిపి అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాత్రం ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రయివేట్ పాఠశాలల, కళాశాలల అధ్యాపకుల మద్దతును కూడకట్టుకొనేందుకు వ్యూహరచించి ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. గ్రాడ్యుయేట్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డిల మధ్య ప్రధాన పోటీ ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పట్టభద్రుల స్థానానికి 23 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. అధికారుల పరిశీలనలో 7 దరఖాస్తులను పలు కారణాలచేత తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఇక నగరంలో అధికార పార్టీ నుంచి దూరంగా వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ తీవ్రమైన గళాన్ని వినిపిస్తున్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఈ ఎంఎల్‌ఎసి ఎన్నికల్లో ఎవరిని బలపరుస్తున్నారో.. ఎవరి గెలుపుకోసం పనిచేస్తారో వేచిచూడాల్సిన అవసరం ఉంది. అధికార పార్టీ నుంచి దూరంగా ఉంటున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తనదైన శైలీలో రూరల్ నియోజకవర్గం ప్రాంతంలోని ప్రధానంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ తన నిరసన గళాన్ని వినిపిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఈ వారంలో నగరంలో రెండు చోట్ల ఇద్దరు యువకులు హత్యకు గురికావడంపై ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారు. పోలీసులు నేర సమీక్షలు నిర్వహించుకుంటూ జిల్లాలో గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది నేరాలు తగ్గుముఖం పట్టాయంటూ గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ నగరంలో చోటు చేసుకుంటున్న వరుస ఘటనలు తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. 21వ తేదీ మంగళవారం పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు జిల్లాలో పర్యటించారు. ఈ మేరకు ఆయన ఎఐసిసి నిర్ణయంతోనే పొత్తులు ఉంటాయని వెల్లడించారు.

వీక్షణం

IN THE COURT OF THE FAMILY JUDGE : NELLORE

F.C.O.P. No. 121 of 2018

Talari Jeevan Babu ... Petitioner

Vs

Talari Mamatha alias **Yellu Mamatha** ... Respondent

Notice

To,
Talari Mamatha alias **Yellu Mamatha,** W/o **Jeevan Babu,** C/o Yellu Bhaskar, Resident of D.No.6-42, Harijanawada, Penuballi Village, Buchireddypalem Mandal, SPSR Nellore District.

పై పిటిషనరు మీ నుండి విడాకులు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే06-03-2023**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవల సినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

యు. శ్రీనివాసులు రెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేటు, నెల్లూరు.

Before The III Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 429 / 2018

1. Bandi Madhavi
and 3 Others - Claimants

Vs

1. Nadendla Murali
and 2 Others - Respondents

Notice

To,
R3. Polipati Pullaiah, S/o Late **Peddaiah,** Driver of Auto bearing Registration No. AP-26X-4650 and native of Veerampalli Village, Manubolu Mandal, SPSR Nellore District and present residing at Bhagathsingh Colony, Buja Buja Nellore, Nellore City.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే10-03-2023 దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టు లోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవల సినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

టి.వి. కళ్యాణ్ కుమార్, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

ప్రకటన

మహారాజశ్రీ నెల్లూరు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.No. 89 of 2018

1. సుబ్బుసింగ్ గౌరీశంకర్ సింగ్ (Died) & Others - Plaintiffs

Vs

1. మల్లవరపు సుబ్బారెడ్డి & Others - Defendants

నోటీసు

To

D 20.బి.భట్టారం సత్యేంద్ర, తండ్రి లక్ష్మి వెంకట సుబ్రమణ్యం 30/111, 3వ మెయిన్ రోడ్డు, బాలాజినగర్, నెల్లూరు-2.
D 21. మాచవోలు వెంకటరమణ, తండ్రి లేట్ వెంకట గోపాలయ్య, 27/II/1157, సరస్వతినగర్, ఏ.సి.నగర్, నెల్లూరు-2.
D 23. నడింపల్లి నిర్మలదేవి, భర్త భద్రినాథ్, మధ్యపతివారి వీధి, నెల్లూరు-1.
D 24. సర్వేపల్లి జగన్నాధరావు, తండ్రి లేట్ వెంకటసుబ్బయ్య, 16/589, సుబేదారుపేట, నెల్లూరు-1.
D 25. దూబగుంట గౌరిశంకర్, తండ్రి హరిగోపాల్, యం.వి.అగ్రహారం, నెల్లూరు-1.
D 26. దూబగుంట శివసుబ్రమణ్య దేవి ప్రసాద శ్రీనివాస్, తండ్రి హరిగోపాల్, యం.వి.అగ్రహారం, నెల్లూరు-1.
D 27. సర్వేపల్లి శ్రీనివాసరావు, తండ్రి లేట్ శేషగిరిరావు, మధ్వపతివారి వీధి, నెల్లూరు-1.
D 33. బట్టరుశెట్టి రమణయ్య, తండ్రి లక్ష్మయ్య, పడారుపల్లి, నెల్లూరు-4.
D 35. అమ్మనబ్రోలు శ్రీకళ, భర్త శ్రీధర్, అల్లూరుపేట, అల్లూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా.
D 36. మడతల పెదవెంకటేశ్వరరెడ్డి, తండ్రి చినసుబ్బయ్య, నందిపాడు పోస్టు, దుత్తలూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా.
D 38. శ్రీమణి విజయలక్ష్మి, భర్త రమేష్, 23/407, అరిగెలవారివీధి, ఫత్తేఖాన్‌పేట, నెల్లూరు-3.
D 39. ఓబ్బయ్ వెంకటరత్నం, తండ్రి లేట్ వెంకట నరసయ్య శెట్టి, 38/బి, 14వ క్రాస్ రోడ్డు, కల్లూస్ వీధి, అభిరామ్ అవెన్యూ, కె.కె.డి. నగర్, చెన్నై - 118.
D 40. కొలమాల ఆదిశేషమ్మ, భర్త సుబ్బరాయుడు, డోర్ నెం. 26-2/1158, త్యాగరాజనగర్, వేదాయపాళెం, నెల్లూరు-4.
D 41. నందిమండలం వెంకటరాజు, తండ్రి సుబ్బారాజు, భక్తవత్సలనగర్, నెల్లూరు-4.
D 43. వరదగోల్లు నాగరాజు, తండ్రి పెంచలయ్య, భక్తవత్సలనగర్, నెల్లూరు-4.
D 49. అంగిరు శ్రీలక్ష్మి, భర్త శ్రీరాములు, డోర్ నెం. 26-3/252, భక్తవత్సలనగర్, నెల్లూరు-4.
D 54. గునపనేని కామాక్షమ్మ, తండ్రి వెంకటేశ్వర్లు, నెం.1425, ఏఇసియస్. లే-అవుట్, ఇ-బ్లాక్, కుంకాలహల్లి, బెంగుళూరు-37.

పై నెంబరు కేసు వాదులు మీ మరియు ఇతరుల మీద విక్రయపత్రములు రద్దు చేయమని పై నంబరు కేసుపై కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు కేసు మీ నోటీసు నిమిత్తం తేది 16-3-2023 కి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మనించబడును.

యస్.శ్రీనివాసమూర్తి, B.A. B.L.
వాదుల తరపు అడ్వకేట్, నెల్లూరు.

ప్రకటన

మహారాజశ్రీ నెల్లూరు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 420 of 2018
O.S.No. 89 of 2018

1. సుబ్బుసింగ్ గౌరీశంకర్ సింగ్ (Died) & Others - Petitioner / Plaintiffs

Vs

1. మల్లవరపు సుబ్బారెడ్డి & Others - Respondent / Defendants

నోటీసు

To

R 20.బి.భట్టారం సత్యేంద్ర, తండ్రి లక్ష్మి వెంకట సుబ్రమణ్యం 30/111, 3వ మెయిన్ రోడ్డు, బాలాజినగర్, నెల్లూరు-2.
R 21. మాచవోలు వెంకటరమణ, తండ్రి లేట్ వెంకట గోపాలయ్య, 27/II/1157, సరస్వతినగర్, ఏ.సి.నగర్, నెల్లూరు-2.
R 23. నడింపల్లి నిర్మలదేవి, భర్త భద్రినాథ్, మధ్యపతివారి వీధి, నెల్లూరు-1.
R 24. సర్వేపల్లి జగన్నాధరావు, తండ్రి లేట్ వెంకటసుబ్బయ్య, 16/589, సుబేదారుపేట, నెల్లూరు-1.
R 25. దూబగుంట గౌరిశంకర్, తండ్రి హరిగోపాల్, యం.వి.అగ్రహారం, నెల్లూరు-1.
R 26. దూబగుంట శివసుబ్రమణ్య దేవి ప్రసాద శ్రీనివాస్, తండ్రి హరిగోపాల్, యం.వి.అగ్రహారం, నెల్లూరు-1.
R 27. సర్వేపల్లి శ్రీనివాసరావు, తండ్రి లేట్ శేషగిరిరావు, మధ్వపతివారి వీధి, నెల్లూరు-1.
R 33. బట్టరుశెట్టి రమణయ్య, తండ్రి లక్ష్మయ్య, పడారుపల్లి, నెల్లూరు-4.
R 35. అమ్మనబ్రోలు శ్రీకళ, భర్త శ్రీధర్, అల్లూరుపేట, అల్లూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా.
R 36. మడతల పెదవెంకటేశ్వరరెడ్డి, తండ్రి చినసుబ్బయ్య, నందిపాడు పోస్టు, దుత్తలూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా.
R 38. శ్రీమణి విజయలక్ష్మి, భర్త రమేష్, 23/407, అరిగెలవారివీధి, ఫత్తేఖాన్‌పేట, నెల్లూరు-3.
R 39. ఓబ్బయ్ వెంకటరత్నం, తండ్రి లేట్ వెంకట నరసయ్య శెట్టి, 38/బి, 14వ క్రాస్ రోడ్డు, కల్లూస్ వీధి, అభిరామ్ అవెన్యూ, కె.కె.డి. నగర్, చెన్నై - 118.
R 40. కొలమాల ఆదిశేషమ్మ, భర్త సుబ్బరాయుడు, డోర్ నెం. 26-2/1158, త్యాగరాజనగర్, వేదాయపాళెం, నెల్లూరు-4.
R 41. నందిమండలం వెంకటరాజు, తండ్రి సుబ్బారాజు, భక్తవత్సలనగర్, నెల్లూరు-4.
R 43. వరదగోల్లు నాగరాజు, తండ్రి పెంచలయ్య, భక్తవత్సలనగర్, నెల్లూరు-4.
R 49. అంగిరు శ్రీలక్ష్మి, భర్త శ్రీరాములు, డోర్ నెం. 26-3/252, భక్తవత్సలనగర్, నెల్లూరు-4.
R 54. గునపనేని కామాక్షమ్మ, తండ్రి వెంకటేశ్వర్లు, నెం.1425, ఏఇసియస్. లే-అవుట్, ఇ-బ్లాక్, కుంకాలహల్లి, బెంగుళూరు-37.

పై నెంబరు కేసు వాదులు మీ మరియు ఇతరుల మీద ఇంజక్షన్లు ఉత్తర్వులు కోరుతూ పై నంబరు కేసుపై కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు కేసు మీ నోటీసు నిమిత్తం తేది 16-3-2023 కి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మనించబడును.

యస్.శ్రీనివాసమూర్తి, B.A. B.L.
వాదుల తరపు అడ్వకేట్, నెల్లూరు.